శ్రీ బాబా ఖాదర్షా శతకము

గ్రంథకర్త :

శ్రీ వారి భక్తుడు :

భోగరాజు వెంకట్రామయ్య, విజయనగరం.

ది మోడర్న్ పబ్లిషర్స్, తెనాలి.

Copy right)

శ్రీ బాబాషాదర్షా శతకము

గ్రంథకర్త :

శ్రీ వారిభక్తుడు :

భోగరాజు వెంకట్రామయ్య, విజయనగరం.

ది మోడరన్ పబ్లిషర్సు, తెనాలి.

Copy right)

Rs. 0-6-0

విజ్ఞప్తి

శ్రీశ్రీశ్రీ ఖాదర్షా బాబావారు ఆ పేరుతో సకలజనోద్ధరణకొరకు నవతరించిన ప్రత్యక్షదైవమని వారి అమానుష మహత్తర చర్యలను చూచుచుండియు, అనుభవించియు నాకు తెలిసిన యంశములలో గొన్నిటిని మాత్రమే సాధారణజనుల కర్థమగునట్లు తేలికభాషలో పద్యములుగా రచించి శతకమనుపేర వెల్లడించితిని గాని, నా భాషాప్రవీణతను ప్రపంచమున వెల్లడిచేయుటకుగాదు. గాన ఇందుల తప్పుల క్షమించ కోరుచున్నాడను.

చిరకాలమునుండి నన్నంటుకొని బాధించుచుండిన దీర్ఘవ్యాధులలో నొకటగు పరిణామశూలను, ఆయుర్వేద వైద్యులును ఇంగ్లీషు వైద్యులును నాయందు అభిమానముతో నివారించ చికిత్సల జేసిరి, లాభములేకపోయెను. తుదకు కడుపులో కురుపు ఉండుననియు దానిని ఆపరేషను చేయించుకోవలెననియు నిశ్చయించిరి. సాధారణ సంసారినగుటచే నాకందు కెవ్విధముననను అవకాశములేక దినమంతయు బాధపడుచుంటిని.

శ్రీవారిని దర్శింప నివారణగునని నా కనిష్ఠసోదరుడు భోగరాజు కృష్ణమూర్తి నన్ను ప్రోత్సహించి తీసికొనివెళ్ళి నాజబ్బు వృత్తాంతమును స్పష్టముగా మనవి

చేసెను. వారు ననుచూచి "మీ కేయే వస్తువులుపడవు" అని ప్రశ్నించిరి. పడని వస్తువులుఅన్నియు చెప్పితిని. అందుపైని వారు "మీజబ్బుపోయినది. మీ రారోగ్యవంతులయినారు మీరు ఇప్పుడు నాతో పడవనిచెప్పిన బలోహారవస్తువులను తినుచుండుడు అని ఆజ్ఞయిచ్చిరి. వారిని దర్శించి, వారి వాక్కును వినినవెంటనే ధైర్యము ఆనందము, హెచ్చరిక మున్నగు సదవస్థలు ఒక్కుమారుగా పొడమెను. ఆశ్చర్యమయ్యెను. ఆ వాక్కును వినినవెంటనే నొప్పి కానరాలేదు. ఆ వెంటనే ఆజ్ఞనొంది ఆ పూటనుండి పత్యపుభోజనముమాని చిక్కనిపులుసు, పప్పులు, పచ్చళ్ళు మొదలగు బలోహారవస్తువులను తృప్తిగా తిన ప్రారంభించితి. నొప్పి కానరాలేదు హాయికలిగెను. కాఫీహొటేళ్లలో దోసెలు, ఇట్టిపైను కాఫీ ప్రారంభించితిని. ఖాతరుచేయలేదు వారు ఎక్స్ట్రాగాచెప్పిన పనసకాయ పప్పువేసినకూరగూడ వారమునకు అధమం 2 పర్యాయములైనను తినుచుంటిని ఖాతరుచేయలేను. నాటినుండియు నేటివరకు అనగా 8 సం॥ లయినది నా కానొప్పి కానరాలేదు.

ఇంతియేగాక వారియందు నాటినుండియు దైవభావముపొడమెను తుదకు రాను రాను దైవమనియేనిశ్చయముగలిగినది. అందుచే శ్రీవారి దర్బారునకుపోయి వారిని దర్శించుట వాడుకయ్యెను. అచ్చట వేనవేలు ప్రజలు సర్వకాలములయందు పలు విధములగు గొప్పగొప్ప రోగములు, పిచ్చులు, మూర్ఛలు, మొదలగు మొండి

వ్యాధులుగూడ శ్రీవారి వాక్సూత్రమునచే నివారణగుటయు వ్యవహారసంబంధములగు చీకాకులు, గృహకల్లోలు, ఉద్యోగవాంఛలు ఇవి అవి అననేల మానవునికి కావలసిన ఏ కోర్కెయైనను వారి వాక్యామృతమహత్తుచే నివారణయగుట నిత్యమునుచూచు చుంటిని. అందుచే వారియెడల నాకుగలిగిన భక్తిభావముతో వారియాజ్ఞనొంది ఈ శతకమును రచించితిని.

శ్రీవారి అనన్యసామాన్యమహత్తులును వచింప వేనవేలుగలవుగాన ఇంతమాత్రమున దృష్టిదీరలేదు చంద్రునికొక నూలుపోగుయన్నట్లు దీనిని రచించి శ్రీవారికి సమర్పించు కొంటిని.

ఈ నా గ్రంథమును మొదటినుండియు వినుచు తగినసలహాల నిచ్చుచు నన్నెచ్చ రించుచు నాకు సహాయమొనర్చిన శ్రీవారిభక్తుడు చిరంజీవి పులిపాక సూర్యప్రకాశ రావు (ప్లీడరు B. A. L. L. B. జయపురం) కును, శ్రీవారియందుగల భక్తిచే నిది అచ్చొత్తించిన మ॥ రా॥ శ్రీరామచంద్రుని రామారావుపంతులుగారికిని, శ్రమయనక మొదటినుండియు తుదవరకు నా యీశతకమును విని వారి ఆశీస్సులను దీనిలో ప్రచు రింపచేసి నామనవిని చెల్లించిన మ॥ రా॥ రా॥ (కుసుమహర) మల్లాది విశ్వనాధకవి రాజుగారికిని, విజయనగరం మహారాజావారి కాలేజి రిటైరుసీనియరు తెలుగుపండితు లగు, మ॥ రా॥ రా॥ అడిదం రామారావుపంతులుగారికిని నా కదములు్ కృతజ్ఞతాభివందనములు.

ప్రత్యక్ష దైవంబగు శ్రీబాబావారి కరుణాకటాక్షములచే మనోసంకల్పసిద్ధులం బొందుచు ఆయురారోగ్యైశ్వర్యముల బొందుదురుగాక. ఓం. తత్సత్.

ఇట్లు,
శ్రీవారి భక్తుడు,
భోగరాజు వెంకటరామయ్య,
గ్రంథకర్త.

విజయనగరం,
3–8–46.

ఆశీస్సు

భోగరాజువారియింట బుట్టినది కవిత్వము. కవిశేఖరులు, విజయనగర సంస్థాన కవీశ్వరులు, నగు స్వర్గీయ శ్రీ భోగరాజు నారాయణమూర్తిగారిని తెలియని యక్షరాస్యుడు ఆంధ్రులలో నుండడు. ఏతద్గ్రంథకర్త శ్రీ వెంకటరామయ్యగారు, కవిశేఖరుల యగ్రజులు. కవిత్వాభిరుచి వీరికినీ పుట్టుకతోడనే పుట్టినది. కాని, కవిత్వరచనాభారము సోదరులకు విడచిపెట్టి, సంసారభారము తాము వహించుటచే ఇంతదనుక వారి లేఖినినుండి చెప్పుకోదగిన గ్రంథమేదియు రాలేదు.

నేడీ శతకమును రచించి, వారు తెచ్చి చదివినపుడు నాకమందానందము కలిగినది. శ్రీ నారాయణమూర్తిగారే నేనుగా, నేనే వారుగా రెండుదశలు గడిపితిమి. వారు దివంగతులైన వెనుక ఆ కవితా ధోరణికే వాచియుంటిని. నేడు శ్రీ వెంకటరామయ్యగారి రచనలో కవిశేఖరుల ధోరణియు, విద్యోతిత మగుటచే నాకుగల్గిన యానంద మూహింపదగును.

ఈ గ్రంథమునందలి విశిష్టత భగవత్సంబంధిని యగుట యొకటి. శ్రీ ఖాదర్షా బాబావారు నాకును గురుకల్పులు. వారి మహిమ దూరదేశస్థులకుగూడ సువిదితము. అందు మాప్రాంతములవారికి ముఖ్యముగ నాకు మరియు మరియు ననుభూతము. అట్టి

మహిమను లోకమునకు వెల్లడించు మహాభాగ్యము శ్రీ వేంకటరామయ్యగారికి గల్గుటచే వారు ధన్యులు. శ్రీ బాబావారి కరుణాకటాక్షవీక్షణముచే శ్రీ వేంకటరామయ్యగారు ఇట్టి గ్రంథము లనేకములు రచించి. తాను తరించి లోకమును తరింప జేయుదురుగాక!

ఓం తత్సత్

విజయనగరం
1—8—46.

విశ్వనాథ కవిరాజు.

శ్రీయుత భోగరాజు వెంకటరామయ్య పంతులువారికి సహజమగు కవితాధార గలదు. ఋషికల్పులగు శ్రీ శ్రీ శ్రీ బాబాగారి దివ్యచారిత్రమును, వారి మహిమాతిశయములను వర్ణించు నీ పద్యశతకమును నేను మొదటినుండి తుదివరకును భక్తిశ్రద్ధలతో కవిగారే చదువగా విని ధన్యుడనైతిని. ఇది భక్తులకు నిత్యపారాయణార్హము.

నా మిత్రులు శ్రీ కవిరాజు విశ్వనాథశర్మగారు ఈ శతకముపై నిచ్చిన అభిప్రాయముతో సర్వవిధముల నేనేకీభవించుచున్నాను. భక్తప్రియులగు శ్రీబాబాగారి కరుణాకటాక్షములకు పాత్రులై కవిగారు ఇతోధికముగ భాషాసేవ సేయుదురుగాక యని కోరుచున్నాను.

విజయనగరం,
2-8-46,

అడిదము రామారావు,
రిటైర్డు సీనియర్ తెలుగుపండిట్, M. R. కాలేజి.

శ్రీ దావా ఫాసష్టా ఫాదరియా

ఇష్టదేవతా ప్రార్థన

చం. అనవరతంబు నాదు హృదయాంచిత పీఠము నన్వసించి, మిం
చిన నవమాధురీ రసము జిమ్ము కవిత్వపు ధార లొల్కఁగన
ట్లనయము బ్రోచుచుండు జగదంబ! సరస్వతి! నాదువేల్పు! నా
మనమున నెల్లవేళలను మాసతి! వేడెదనమ్మ, భారతీ!

శ్రీ బాబా ఖాదర్షా శతకము

మ॥ సిరులొల్కుందగు మోముతో నిరతమున్ శిష్యాళికిన్ బ్రేః
పరమార్థంబును బోధజేసి తరియింపంజేయ నీనాటికిన్
హరి బ్రహ్మాదుల ముఖ్యరంగలుగు నాయాశక్తులం బూని, స
త్కరుణం బ్రోవగ నౌతరించితివిగా ఖాదర్షబాబా! భువిన్. 1

మ॥ తల మెవ్వారికి కల్గునిదగు మహత్వంబెన్న నే నియ్యెడన్
గలనంచుం దలబెట్టినాదనుజుమా, కార్యంబు జేకూర నీ
దలపై భారముమోపి, యీ శతక పద్యాళిన్ రచింపగ నే
గలమున్భక్తిని నీదు భక్తుసగుటన్ ఖాదర్షబాబా! గురూ! 2

మ॥ మదక్రోధ ద్వయ నాశకారివగుటన్ మత్తేభ శార్దూలముల్
ముదమారంగను నూటినింగలిపి నే ముత్తెంబులున్ వజ్రముల్
గదియం గల్పుచు మాలగూర్చియిడితిన్ ఖాదర్ష బాబా! భవ
త్పదభక్తిన్నిది కంఠమందు ధరియింపంగోరి మన్నింపుమా. 3

శా॥ పాలంగూడిన నీటినిన్ వదలి యాపాలన్ గ్రహించున్ సదా
లీలన్ నద్దిర రాజహంస యటులే వెక్కింపకే దోషముల్
మూలంద్రోయుచు మేలుశేగొనుము నింపుంబొందు ప్రేమంబుతో
* కౌలీనంబును బొందకుండగను నో ఖాదర్ష బాబాగురూ. 4

శా॥ వేత్తల్ తాతయు నాయనమ్మయును నీ పిత్రుండునీమాతయున్
విత్తేశో యల వృక్షమున్నదియయా వేరాచు దాజుట్టదే
మొత్తం బందున నీవు వేత్తవగుటన్ బూర్వంపు టాచారమే
చిత్తంబందున సంశయంబుగలదే శ్రీ ఖాదరీ రత్నమా.

* నిందింపంవగినది.

మ॥ గురువన్నన్నువి పేరునొందు ఘనుడై కోటీశ్వరుల్ సైతమున్
నిరతంబున్ దన పాదభక్తిరతులై నీమంబుతో గొల్వ నా
సురలన్ బ్రహ్మయొ, విష్ణుడో, శివుడో, తాజుద్దీను రూపంబుతో
గరుణం బెట్టెననంగ జాలు ఘనుడౌ ఖాదర్షబాబా గురూ. 6

మ॥ విధిరత్నంబు వికారి వత్సరపు కార్తీకశుద్ధ పక్షంబునన్
బుధవారంబున నాగపూజ చవితిన్ బూజ్యుండ వీవాటచే
బుధులొందంగల శంఖ చక్రములు నీ పూజ్యంపు పాదంబులన్
దధికాశ్చర్యము గల్గ బుట్టితివి బాబా? ఖాదరీరత్నమా. 7

శా॥ పూలంగల్గు సువాసనల్ మొదటనే పూమొగ్గలే దెల్పగా
బాలప్రాయమునందె నీదు ఘనమౌ ప్రజ్ఞాన సంవాస నా
లీలల్ జూచిన దోచుచుండు భువిలో గ్లేశంబులన్ బాపగా
నైలాసాధిపు డౌతరించెననుచున్ ఖాదర్షబాబా గురూ. 8

మ॥ పలుశాస్త్రంబుల నారితేరు ఘనులున్ బౌరాణికోత్తంసులున్
దలపన్ శక్యముగాని మేటికవులున్ ధైర్యంపు బల్ శూరులున్
గలిగిన్ జ్ఞానులులేని లోటుగనుక ఛే గల్గుందు మాపట్నమున్
గల లోపంబును బాప బుట్టితివి హో ఖాదర్షా బాబా! గురూ. 9

మ॥ కవచంబున్ ఘన కుండలద్వయముతో కర్ణుండు దాబుట్టియున్
నవి గోల్పోయి రణంబునోడె దమరో యా శంఖుచక్రంబులన్
దన పాదద్వయమందు శోభిల మునీంద్రస్వాములై పుట్టి, నీ
భవపాశంబును ద్రెంపజాలితివి బాబా ఖాదీరత్నమా. 10

మ॥ ఘను శ్రీరాముని గాంచుటన్ మునుపు యిక్ష్వాక్వాంశమేరీతినో
మన శ్రీకృష్ణునిగాంచి యాదవకులం బయ్యారె యేరీతినో
ఘనకీర్తింగనెనో పటానుకుల మగ్రస్థాన మట్లాందెగా
ఘన విజ్ఞాన మునీంద్రు నీవగుచే ఖాదర్ష బాబా గురూ. 11

మ॥ చిననాటంగల నీదుచేష్టలు గనన్ శ్రీకృష్ణు బాల్యంబు, మా
కును దోచుంగద నమ్మవేమొ దమ్ముపై క్రూరుల్ ప్రయోగింపగా
పెనుశాఖై త్వరవచ్చు భూతమును వేచిల్లాచు నీశక్తి వీ
కను దానిం బరిమార్చ లేదె! యహాహా! ఆదర్శ బాబా గురూ. 11

శా॥ నీకుంబాలకుదాది యింట నటనీ నిద్రించు నవ్వేళ హా
హా కాల్పోయెను నగ్నిపుట్టి యెటులో నావీధి వీధంతయున్
నీకై చెందిన యిల్లుమాత్ర మటులే నిద్రించు నీతోడ జీ
కాకుల్ లేకను పోయినుండెనట యో ఆదర్శ బాబా గురూ. 13

శా॥ నీపై గోపమువచ్చి నీజననియే నిన్గొట్టినన్ దిట్టినన్
శాపంబిచ్చినయట్లు నామెకును నష్టంబొచ్చుటన్ జూడగా
పాపుల్ జేసిన పాపముల్ నుమపు సద్భక్తిహ్మస్వరూపాత్మపై
పాపారోపణచేయగూడదనియే భావంబు బాబా గురూ. 14

శా॥ స్వారిం జేయుచు పైరుబోవ పగటన్ సర్పంబు బ్యావన్నెలన్
బారుల్ దీర్చిన యైదుబుర్రలతో బాబా నీకు గాన్పించి తా
నా రాత్రిన్ నిజరూపమున్ గలిగి "గంధర్వుండ మీదర్శనన్
గోరేవచ్చితి" నంచు జెప్పె దివిజుల్ గూడన్ నిన్నుగా మెచ్చిరే॥15

శా॥ దివిజుల్గూడను నిన్ను మెచ్చగల నీదివ్యంపు మాహాత్మ్యమున్
భువి గాంచంగలవారికే తెలియు నీ పూజ్యంపు ఔన్నత్యమున్
నవివేకంబున నైహికంబుకొరకై యాశించు మాబోంట్లకున్
జవిచూడంగను నైన శక్యమగునా సన్మౌని! బాబాగురూ 16

శా॥ నీమోమందున నేమి వింతగలదో నీ తండ్రిగారెప్పుడున్
నీమంబొప్పగ నిన్ను దానుగనియే నిర్ణీత కార్యార్థుడై
దామున్ బోవుట నిగ్రహించుకొన ఖాదర్షా మహాత్ముండ! యే
నోముల్ నోచెనో తల్లిదండ్రులహా నిన్నుగాంచ బాబా గురూ,

శా॥ నిన్నుం బోల్చఁగవచ్చు నా ధ్రువునితో విక్రాంబు ప్రహ్లాదుతో
నెన్నన్నీదగు బాల్యమున్ గనగనం జే సంశయం బేల? స
మున్నున్ జేసిన పుణ్య మెంతటిదియో మోమున్గునే స్పష్టమా!
గన్నుల్జూచిన దోచుచుండుగద యోఖాదర్ష బాబా గురూ. 18

మ॥ గురునాజ్ఞన్ శిరసావహించి తమరీ కొండప్రదేశంబులో
దిరమౌ దీక్షను బూని మేటిదయతో దీనిం బ్రపంచంబులో
వరక్షేత్రంబుగ జేసినారుగద బాబా ఖాదిరీయోగి ఖా
దరుషా బాబ! జనాళి పుణ్యఫల మెంతం జెప్పనున్ శక్యమే. 19

శా॥ శ్రీలక్ష్మీధవు డౌతరించుటను నా శింహాచలం రామతీ
ర్థాలున్ బుణ్యగిరర్సవెల్లియును కూర్మంబున్మరిన్ గాసియున్
నేలీలన్ భువి బేరునొందె నటులే యుచ్చోట విచ్చేసి యె
క్కాలంబందున నుండుఖ్యాతి నిడితో ఖాదర్ష బాబా గురూ. 20

మ॥ సకలైశ్వర్యసమున్నతింగలిగి తత్సౌఖ్యంబు లాసించకే
సకలోత్కృష్టపు ఖాదిరీపదవికై సంకల్పమున్ బూని నీ
సకలంబున్ త్యజియించినాడ వల భీష్మాచార్యునింబోలె హా
యకళంకాత్ముడవైన నీకుసరి బాబా! వేరు లేరీ భువిన్ 21

మ॥ మును భద్రుండను భక్తు డొక్కరుడు రాముంగూర్చి ప్రార్థించియా
తని దా మూపున దాల్చుటన్నదియె భద్రాద్రించు పేరొందె న
ట్లనె నేడిచ్చట నల్లచెర్వుగల మెట్టల్ గూడ నిన్నొందుటన్
ఘనక్షేత్రంబగు ఖాదిరీనగరమున్ ఖాదర్షబాబా గురూ! 22

మ॥ గురునాజ్ఞన్నొక కొండరాతిపయినిన్ గూర్చుండి సద్భక్తితో
గురుమంత్రంబును సంస్మరించుచును నేగోర్కెల్ మదిన్ లేక న
స్థిరప్రాపంచము నిరసించుచును నే జీకాకులన్నొంద, కా
కర[illegible] నట్టితపంబు సల్పితివిగా ఖాదర్షబాబా గురూ. 23

మ॥ గురువే బ్రహ్మము విష్ణు డీశుడనుచున్ గుర్వే జగత్తంచు, నీ
గుర్వాన్నించిన దెద్ది లేదనుచు నా గూఢైక సారంబుతో
పరిపూర్ణంబు గ్రహించియుండియిది దేఃబ్రహ్మంబు బ్రహ్మంబె యీ
ధరతో సర్వమటంచు నీవెరిగితో ధన్యాత్మ! బాబా గురూ. 24

మ॥ సతతంబున్ గురుమంత్రమున్ నియతితో సంపూర్ణ భావంపు స
న్మతితో, సద్హృదయంబుతో నిరతమున్ బ్రహ్మంపు జిజ్ఞాసతో
నతి దీక్షః జపియించి నీగురునకు న్యాయంబు శిష్యుండవౌ
కతము న్నీదగు ప్రజ్ఞ నెన్నవశమా ఖాదర్ష బాబా గురూ 25

మ॥ క్షితిపై గల్గెడి కోర్కెలెవ్వియును నీచిత్తంబునన్ జేర్చకే
మతినీ సద్గురు మంత్రమందునిచి తన్మంత్రంబునే జెప్పుచున్
యతివై సద్గురు గొల్చుచుంట గనినన్ ఆశ్చర్యమాగాదె! యీ
కతము న్నీదగు ప్రజ్ఞ నెన్నవశమా ఖాదర్ష బాబా గురూ! 26

మ॥ మతితో దృష్టిని మేళవించి విమలంబైనట్టి తేజస్సునం
దతి దీక్షంజొరజేసి నిశ్చలతతో నా బ్రహ్మమున్ గాంచుచున్
క్షితిపై ధ్యానములే మైమరచుచున్ జిజ్ఞాపూర్ణుండవై
శతము స్నీదగు ప్రజ్ఞ నెన్నవశమా ఖాదర్ష బాబా గురూ 27

శా॥ ఎండల్వానల నెంచకుండగ నెనీ వెంతేని దీక్షించి, యీ
కొండల్పైంతను నిర్జనంబగుచు బెన్ ఘోరంబులౌ సర్పముల్
మెండౌ దుష్టమృగంబులుండుస్థలిలో భీతిన్ దపశ్శాలివై
యుండ స్నీదగు ప్రజ్ఞ నెన్నవశమా యో ఖాదిరీరత్నమా 28

శా॥ ఈరీతిన్ పరమాత్మతో సముడవై యీ పర్వతారణ్యముల్
ఘోరంబయ్యెడి క్రూరజంతుభయముల్ ఖూనీలు చోరీలు యా
చోరీలంగలహత్యలున్ గల స్థలిన్ సుక్షేత్రమున్ జేయు నీ
కౌరా సాటియె లోకమందు గనగా ఖాదర్ష బాబా గురూ. 29

మ॥ పెనుభూతంబుల కాలవాలమగుచున్ భీతొందగాజేయు ని
ర్జన వన్యస్థలి నీదువాసమహిమన్ సుక్షేత్రమై శోభతో
ఘనదర్బారని ఖాదిరీనగర నన్ పూజించుగా సేయు క్షేత్రంబయెన్
గనుక న్నీదుమహత్వ మెన్న దరమా ఖాదర్షబాబా గురూ! 30

శా॥ ఈ నీ యాశ్రమ శోభలెన్నవశమా యెంతో మహాచిత్రమా
నానాజాతుల పక్షివృక్షచయముల్ యౌదార్యమా శోభతో
నేనాటన్మరి యెచ్చటన్గనని వే యిచ్చోటి వై చిత్రముల్
కాన న్నీమహిమంబులెన్నదరమా ఖాదర్షబాబా గురూ 31

శా॥ పదముంచంగను వీలులేక నిచటన్ బల్ డొంకలున్ దుప్పలున్
పొదలున్ బుట్టలు పెద్దవొందలుమరిన్ ముండ్లుండు యిచ్చోటుయీ
పదవిన్నొందుచు కార్లతో జనులతో బల్ క్షేత్రమై రేబవల్
పదివేల్మందిగ వచ్చుచుందురుగదా బాబా మహాశ్చర్యమా. 32

శా॥ రండో రండిటు లార్తులెల్లరును వే రక్షించు బాబా యిటన్
నుండెన్ దీక్షనుబూని ఖాదరుష బల్ యుద్రేక రోగంబులన్
నిండా ప్రేమను వాక్సుధారసముచే నిముసంబులోనంచు నీ
జండా బిల్చుచునుండు జెట్టుపయిన్ జక్కంగ నగ్గాలిలోన్ ౩౩

మ॥ అమనస్కంబున బూర్ణుడై జనులకు న్నయ్యో మనోవాంఛలన్
దమకు న్వెంటనె నిచ్చి బ్రోచు మిము ఖాదర్షా మహాత్మ్యంబునా
నెమళుల్ పిల్చుచునంగ గూయునుగదా నిల్చుండి నీచెట్లపై
దమకా యాశ్రమశోభ లెన్నదరమా ధన్యాత్మ! బాబా గురూ

శా॥ కల్లా జాతిమతంబు లెవియున్ గల్లా విరోధంబులున్
జెల్లా జెల్లవటంచు దెల్పుటకుగా శ్రీవారి క్షేత్రంబులో
బిల్లుల్ గుక్కలు కోళ్లునుంగలియుచున్ ప్రేమంబుభావంబునన్
బిల్లల్లో విహరించుచుం దెలుపుగా భేష్ భేషు బాబా గురూ. 35

శా॥ మా యీ యాశ్రమ స్పర్శచే సకలమున్ మాలిన్యమే చింతలం
బాయంగల్గుచు చిద్విలాసయుతులై బాబా కటాక్షంబుచే
నాయా సౌఖ్యములంది విత్సలవిడిన్ నౌదార్యతన్నుంచు రం
చాయశ్వంబులు, గోవులుం, దెలుపు నిత్యానందముం దిర్గుచున్

మ॥ ''మనసారంగల యల్పభక్తినయినన్, మాహాత్ముడైనట్టి యీ
ఘనుడౌ సాదరు సామహాత్మ్య గొలువన్, గల్గున్ మహాలాభమం
చని చెప్పంగద మర్రిచెట్లు విర్రివై యత్యున్నతిన్ శోభలన్''
గనులంజూడగ వైభవాన్వితములై సాదర్శ బాబా! గురూ! 37

శా॥ నీ యాస్థానవటంబులం జనులు దా నీమంబుతో మూడు మా
ర్లేయే గోర్కె ప్రదక్షిణంబు సలుపున్ సవ్వారికి చిత్రంబుగా
నాయా గోర్కెల నిచ్చుచుంట గనగా నయ్యారె యేమందు నీ
యీ యౌదార్యపు టాశ్రమంపు మహిమల్ యీరీతి బాబాగురూ.

మ॥ తపముం జేసెడివేళ భీతినిడు విస్తారంపు సైక్లోనులో
విపరీతంబగు నీటత్రాచొకటి బల్ విస్తారమా భీతి నీ
పదంబొక్కటిబట్ట లక్ష్యమన నెందున్లేక నే దీక్షతో
దపమున్ జేసెడి మేటివైనావిగ ఖాదర్షా మహాత్మా గురూ 39

శా॥ కళ్ళంగాననియంత వర్షమును పెన్గాలిన్ మహాఘోరమై
రాళ్ళల్లే వడగండ్లవాన పగలున్ రాత్రిన్ సహా పడ్డ నీ
కేళ్లుం గడ్డలరీతి బార దమకు న్నింతేని లక్ష్యంబులే
కొళ్లుంపల్యాని దీక్షనుంటివిగదా యో ఖాదిరీరత్నమా 40

మ॥ మనసున్ దృష్టిని మేళవించి. యల బ్రహ్మానంద మగ్నుండవై
ఘన యోగంబుననుండు నీదుయెడ, జక్కంబుట్టె బెన్పాము విం
తను నా శంకరు డిట్లువచ్చెనుగ నిద్రాత్రిన్ వినోదార్థమై
యన దోచెంగద నిన్ను జూడగను బాబా ఖాదిరీరత్నమా. 41

శా॥ వంటల్ చేయుచునుండ భక్తులహహా వర్షంపు పెన్భీతిచే
కంటే ఖాదరుబాబ యాకసమువంకన్, వంటలున్ భోజనాల్
రెంటిన్ శాంతను జేయు మేఘముల వర్షించంగ లేమయ్యా నీ
కంటన్ జూడుమనంగ గాచితివిగా ఖాదర్షబాబా గురూ! 42

మ॥ అపవిత్రంబుననున్న యాడుదొకనా డాసించి నీసేవకై
విపరీతంబగు తప్పటం చెరుగకన్ వేవచ్చుచుండంగ నీ
తపమాహాత్మ్యమె యొక్క సామయుచు తత్పాదంబులంజుట్ట భీ
తిపడన్ ఖాదిరిబాబ! నామె నహ బుద్ధింజెప్పి కాపాడవే 43

మ॥ అహహా నీయొక్క ప్రక్కలం బులులు రెండా యర్ధరాత్రంబునన్
బహుభక్తిన్ స్నడువంగ భీతిగల యీ బల్కొండ వన్యస్థలిన్
బహుచీకట్లను పైరుబోవునిను శాబా బ్రస్తుతింపంగ లే
రిహమందున్ దెలియంగ శక్యముగునే యీ ప్రభావంబులన్. 44

శా॥ ఘోరేమార్గపు పైరువేళ మృతయౌ కాకంబునుంజూచి నీ
సూటిందప్పని యోగదృష్టియుతవై చోద్యంబుగా నీటినిన్
మేకా నాస్త్రముతోడ దానిపయినిన్ ప్రేమంబుతో బోయ నా
పాటుంబాయుట జీవమొచ్చి యెగిరెన్, బాబా పరబ్రహ్మవే. 45

శా॥ కాకే మీరలు దేవయంశభవులున్ గాకున్న నీచిత్రముల్
ఏరీ జూపిరి జూపబోవ నరులెందేనిం గనన్ నుందురే!
వేరే లేరని చెప్పవచ్చు నథవా లెక్కేమి వారుండినన్
సారంబున్ గ్రహియించవలెగా సర్వజ్ఞ! బాబా గురూ 46

శా॥ మాపుల్ రేపులు మమ్ము బ్రోచుటకు జన్మం బొందినారేమొ నా
యో పుణ్యాత్మక మెట్టిరోగముల మీరొక్కింత లక్షించకన్
రూపుల్మాపుచు పారదోలుటయు, నారోగ్యంబునందిచ్చుటన్
దోపం జేయునుజుమ్ము ప్రాదరుపతో మెల్యుండె? ధన్వంత్రి? నాన్

శా॥ బాగున్ లేకను కామధేనువటులన్ సర్వేప్సితాదాయివై
తా గోలిడు రోగజాల ముడుపన్ ధన్వంత్రివే వీవయై
కాగల్గుండిన గండముల్నుడుపగా కంసారివే వీవయై
యీ గౌరీశుని కీర్తిబొందితివి బాబా ఖాదిరీరత్నమా 48

మ॥ తరముల్గావని డాక్టరుల్ వదలగా దారేమియున్ లేక నీ
వర దర్బారుకు వచ్చి నీపదములన్ వైళంబ సేవింప నీ
కరమున్నంటుచు దీవనంబునిడ దుష్కర్మంబుతో రోగముల్
తరువంమంగల పండుటాకులటు వింతన్ రాలు బాబా గురూ. 49

మ॥ తరమా నీదగుప్రజ్ఞ నెన్నగను నంతంబున్నదా చెప్పుమా
వర నీవాజ్ఞ్మహతిన్ స్వరూపమహతిన్ హస్తంపుమాహాత్మ్యమున్
త్వరలో గోర్కెల వాసుదేవుడటులన్ తత్తక్షణంబిచ్చుటన్
బరమాత్మ్సుండవు నీవగావె చెపుమా బాబా మునీంద్రోత్తమా

శా॥ ఎంతో గొప్ప మహానుభావుడవు నీ విట్టె మనోవాంఛలన్
వింతన్ దీర్చెడి సాటిలేని మునివై యిచ్చోట వేంచేసి, మ
మ్మెంతో బ్రోచు మహానుభావుడవు ని న్నింతన్ గనన్ లేరు తా
కాంతంబందిన పిచ్చివానిగతి నో ఖాదర్ష బాబా! గురూ 51

శా॥ వింతన్ న్నీదగు శిష్యు లచ్చటచటన్ విజ్ఞానమానీంద్రులై
యెంతో గౌరవ మొందుచుండకుజునుల్ యీర్షల్ మదిన్నుంచుటన్
కొంతేని న్నుగాంచ నేరరుగ నాకుం గొప్ప యాశ్చర్యమా
కాంతంబందిన పిచ్చివానిగతి నో ఖాదర్ష బాబా గురూ 52

మ॥ ఇరవై నాలుగు వత్సరంబులయి నన్నింతేని బాధించు యా
పరిణామంబను శూల నొక్క త్రుటిలో బల్ వింత బోజేసితౌ
మరియున్ బత్యము గిత్యమున్ గనక ముమ్మార్లున్ టిఫెన్లున్ సహా
కరవున్దీర దినంగ జేయుముని నౌ ఖాదర్ష బాబా గురూ 53

మ॥ పడవంచున్ దిన మాని వేసినవియే పథ్యంబులై నిత్యమున్
కడు పెక్కున్ భుజియించినన్నరియె శంకన్ లేక జీర్ణించుటన్
కడు నాశ్చర్యమహత్యమున్ గలుగు సాక్షాద్బ్రహ్మరూపుండవై
నుడువుల్ బ్రహ్మవరంబులై జనులకున్ *నొవ్వుల్ సదాదీర్చుగా 54

శా॥ ఖాతాఖానిని జేయుచుండునపుడున్ భక్తాళిపై ప్రేమచే
నా తత్వంబులనుండు సారమును మీ రందందు నిర్మించి, మా
తెల్వింతో పరీక్ష చేయుటకునై మమ్మున్ తరింపన్ సదా
మాతో కాలముబుచ్చు నిన్ను గనగా మా శక్యమా సద్గురూ

* వేదనలు

రెండవ భాగం

ప్రార్థన

మ॥ ఘనదర్బారున జ్ఞానదృష్టిమతితో గానా, బజానాదులన్
వినుచుండిన్ వినకుండ, నీ వటులనే విజ్ఞాన మానంబుతో
గనుచుండిన్ గనకుండ దృష్టివిడకన్ గాఢంపు దీక్షుందునన్
ననయంబుండెడి నీకు మ్రొక్కెదను బాబా ఖాదిరీ రత్నమా. 56

మ॥ తరియింపంగను నాశచే పుడమిలో దైవంబ పీవంచు నెం
దరో నిత్యబును గోర్కెలొందగను మీ దర్బారు క్షేత్రంబులో
కరముల్ మోడ్చుచు మ్రొక్కుచుందురుగదా, గాపాడవా? వారినిన్
కరుణాన్నన్నటు బ్రోవ కష్టమగునా ఖాదర్ బాబా గురూ 57

శా॥ లేరే యెందరొ యోగులీ ధరణిలో లేరే మహాత్ములున్
లేరే గొప్ప మహాత్ములున్, గలిగినన్ లెక్కంగొనన్ వచ్చునే
దూరప్రాంతనివాసులై జనులకున్ గోడింతయు న్నైతిరే
కారే నీవలె కష్టముల్ను దుపగా ఖాదర్ష బాబా గురూ. 58

మ॥ తమలాభంబును గోరువార లహహా తండోపతండంబులై
మముబోంట్లన్ గనకుండి వారె తరియింపజూచువారేలకో
తమతో బాటుగ లోకులన్నహితముం దాటింపజేయంగ నీ
యమలంబౌ తపమెల్ల ధారనిడు బాబా! నన్ను రక్షింపుమా. 59

శా॥ నిన్నున్నమ్మిన నన్ను నేల నిటులన్ నీకింత జాగేల? నీ
కన్నం దైవము లేడు లేడనెడి నిక్కంబైన భక్తుండ, నీ
వన్న న్భక్తులబ్రోచు దేవుడవు గావా? వేగ నన్నింక నా
పన్నున్ బ్రోచుట నీకు దప్పదుజుమూ బాబా మునీంద్రోత్తమా.

శా॥ ప్రత్యక్షంబగు దైవ మీవగుటచే భక్తాళి నింజేరి వా
రత్యంతంబగు భక్తిచే మొరలిడన్ నయ్యో మనోవాంఛలన్
నిత్యంబున్ దయతోడ దీర్చెదవుగా నీకేల నాపైని నీ
వ్యత్యాసంబును జూపగా నిటుల బాబా ఖాదిరీరత్నమా. 61

శా॥ శ్రీరంజిల్లెడిమోముతో జిరవుగా జీరాడు మేల్ శాంతితో
కారుణ్యామృతవాక్కుతో విమలమా కల్యాణపుందృష్టితో
పారావారముబోలు మేటిదయతో ప్రజ్ఞాన భావంబుతో
రారా ఖాదరుషా మహాత్మ నను వే రక్షింపు బాబా గురూ. 62

మ॥ స్థిరమింతం గనలేని యీ యిహములో శ్రీసంపదల్ గోరకన్
పరసౌఖ్యంబును గోరుచుంటి నదియే ప్రాప్తంబుగా జేసి నీ
వరకీర్తిం జగమందు నిల్పుకొనుమో స్వామీ! భవద్భక్తుడన్
పరమాత్మాంశభవుండనీవుగద యో బాబా! ననున్ బ్రోవవా?

మ॥ కరముల్ మోడ్చుచు వేనవేల్ప్రజలు నెక్కాలంబు నీ చెంత, ఖా
దరు బాబా! యని బిల్వగా నె నపుడే తద్బాధలన్ బాయుచున్
పరమానందము నొందుచుండ నహహా బాబా! ననున్ బ్రోవ నీ
కరుణం జూపగ జాలమేల? నిట్టులన్ ఖాదర్షబాబా! గురూ! 64

శా॥ ఏమే గోర్కెలనైన గోరనపుడే యెంతేని చిత్రంబుగా
నామా గోర్కెల వాక్సుధారసముచే నందిచ్చు నట్లిచ్చుచున్
నీ యౌదార్య దయాప్రభావములతో నింపార బ్రోచేటి నీ
యా యౌదార్యము జూపు నాపయిని బాబా! ఖాదిరీరత్నమా.

శా॥ ఏ నేరంబును జేసినాను మరియు న్నే పాపమున్ జేసితో
ధ్యానంబందున నేమిలోటుగలదో దర్శించ జాగించితో
నా నేరంబుల ద్రోసిపుచ్చి యిక పూర్ణంబైన ప్రేమంబు నా
పై నుంచంగను వేడుచుంటినిజుమా బాబా! మునీంద్రోత్తమా.66

శా॥ సారంబింతయులేనిదాని నిటు సంసారంబుగా నమ్ముచున్
ఘోరంబౌ పెను మోహశృంఖలముల జిక్కుల్ బొందగన్ లేక వే
మారుల్ బిల్చిన బల్కవేమి? తగునా మహాత్మ? నీభక్తుడన్
చేరందీయుచు బ్రోవు మింకనయినన్, శ్రీ ఖాదరీరత్నమా! 67

మ॥ పరదేశాగమ భక్తకోటులకు నీప్రజ్ఞాప్రభావంబులన్
త్వరలో గానగజేసి గోర్కెలిడుచున్ స్వస్థానమందుండు మ
మ్మరవాకైనను జూడవేమి! చరణమ్ముల్బట్టి ప్రార్థించినన్
వర దైవంబవు నీవు మాకుగద యో బాబా ననున్ బ్రోవవా? 68

శా॥ కల్లల్ జేతువె? నన్నుబ్రోవకిటు విజ్ఞానంపుటాధిక్యతన్
జెల్లన్నేరదొ నాదుపట్ల? మరి నీశిష్యున్ బరీక్షింతువో
యుల్లంబందలి యూహయే మొయిటులన్మారించుటల్ న్యాయమే?
చెల్లదనాయిటు చెప్పివేయుమికనో దివ్యప్రభా పూరితా. 69

మ॥ "ధనమే మూల మిదం జగ" త్తనెడి సూక్తర్థంబునం గూడుకన్
దన దారాసుతులాది బంధువులు వే దూరంబుగా జూతురా
ధన మింతన్ సిరిపోవువెన్కను మునీంద్రా! ఖాదిరీరత్నమా!
గనుకన్ నిన్నె మనంబునన్ గొలుతు నో ఖాదర్షబాబా గురూ!

శా॥ ఏరూపంబును నెట్టిరోగియయినన్ వీక్షించగా నంతనే
యా రోగంపు బలంబుతగ్గ మనమం దానంద ధైర్యంబు ల
వ్వారిం బొందునొ యట్టి రూపయుతడౌ స్వామీ! సదానంద వే
మారుల్ మ్రొక్కెద ఖాదిరీతిలకమా! మౌనీంద్ర! బాబా గురూ

శా॥ కల్లల్ జెప్పగ లేదు భక్తతతికిన్ గష్టంబులందీర్చ నీ
యుల్లంబందున నీమమొంది జనులన్ యుత్సాహ సంపూర్ణతన్
జల్లంగా దయ జేసి బ్రోతువుగదా సత్యంపు టాచార్యవై
కళ్ళంజూడవు నాదుపట్ల తగునా? ఖాదర్షబాబా గురూ! 72

శా॥ కోపంబన్నది నీకులేదు సరియే కోపాలి కోపంబులన్
మాపంజేయుచు శాంతవంతులట్టులన్ మార్చేటి నీప్రేమయున్
పాపంబుల్ దునుమాడి బ్రోచుఘనమా ప్రజ్ఞాన మాహాత్మ్యమున్
నాపై దాచియుంచఘనమా? న్యాయంబ? బాబా! జూపక గురూ. 73

శా॥ ఆహా! నీదగు హస్తదాయక ఫలంబైనన్ విభూదైన నో
మహాత్మా! తుదకున్ దృణంబె యయినన్ మారోగముల్బాపి, మా
హాహాకారము లెల్లబాపి, సుఖముల్ యందిచ్చు బాబా గురూ!
నీహస్తప్రభ గానుపింపుమిక నే నీభక్తునో సద్గురూ? 74

శా॥ నీనామంబును నెవ్వరేని సరియే నియమంబుతో దల్చగా
వే, నాశంబగు నెట్టి బాధలయినన్ వేయేల నీనామమే
శ్రీ నా రాముని నామమట్లు ప్రతిభల్ ధాత్రిన్ సదాబొందగా
నేనేపాపము జేసితయ్య చెపుమా నీపట్ల బాబా! గురూ! 75

శా॥ ఈయారన్ దమ భక్తకోటి కెటుల న్నిష్టార్థముల్ గూర్తువో
ఏ యే వేళ ప్రసంగముల్ జరిపెదో యేరీతి మమ్మేలెదో
యా యా దేశపు భక్తులన్సహితమున్ నారీతి నావేళలం
దా యా రీతుల బ్రోచు నీకు బరువయ్యా బాబ! రక్షింపుమా

శా॥ అంతంబన్నది లేనిజన్మ మరణాలంతంబు నొందించగా
స్వాంతం బందలి దీక్షగల్గి సతమున్ సద్భక్తులావారికిన్
సుంతైనన్ శ్రమలేని బోధనిడుచున్ సుజ్ఞాన సౌభాగ్యముల్
వింతన్నిచ్చుచు నన్నుబ్రోచుటకు నీవేగాక వేరెవ్వరా 77

శా॥ ఏయాధిక్యత నీకులేనియెడలన్ నీరీతి వేన్వేలుగా
నాయాసంబని లెక్కగొనక నరుదెంచన్నేల? దూరస్థులున్
నీయందుంగల దైవశక్తి గనియే నిన్నెంతో సేవింత్రు యా
నీ యాధిక్యతజూపి బ్రోవుమిక నే నీ భక్తుడన్ గానొకో 78

శా॥ సత్యంబున్ వచియింతు దైవము భువిన్ సాహస్రరూపంబులన్
నిత్యంబున్ మనమందు గోర్కెలొసగున్ నీమంబుతో బెంచుచున్
ప్రత్యక్షంబును గాడతండు తమకో ప్రత్యక్షమై బ్రోచు రే
నిత్యంబున్నను నమ్ము భక్తులను ధ్యానింతు నన్నన్ ప్రభూ

శా॥ జ్ఞానాత్మున్నను జేసెదంచు మదిలో నాశించి నిం జేరి. నే
ధ్యానం బెప్పుడు జేయుచుండుటను బుత్రప్రేమ నీవుంచితో
దానంజేసియు బుత్రునీకు నయితిన్ ధైర్యంబు నద్భోందె. న
జ్ఞానం బింకను దీసి బ్రోవుమిక జ్ఞానాతీత బాబాగురూ, 80

శా॥ నా యజ్ఞానము బారదోలి ఘన సుజ్ఞానంబు నిప్పించి, యే
మాయల్ పొందగనీక దుర్భ్రమలలో మగ్నంబు గాకుండ నన్
జేయంజాలెడివాడవంచును, నినున్నే * నేతగా నెంచితిన్
యోయయ్యా ప్రియభక్తుగా గొనుమునన్నో బాబ నిక్కొల్చెదన్

* ప్రభువు

మ॥ నరజాలంబుల నెల్లవేళలను నానాకాంక్షలం దీర్చుచున్
పరమేశుం బలె బ్రోచుచుందువుగదా బాబా ననున్నట్లనే
వర నీవాక్సుధ నిచ్చి బ్రోవకునికిన్ వహ్వారె యేమందు, ఖా
దరుషా ఖాదరిబాబ! స్వామి! విమలాత్మా! నన్నుపేక్షింతువా.

మ॥ తిరమౌ మానవకోటికెల్లరకు త్వత్పాదద్వయంబున్సదా
పరమాత్ముండని నమ్మ నీవు నిజమౌ భక్తాళికిం దక్క, నె
ల్లరకున్ జూడగ శక్యమే చెప్పుమ యోమాహాత్మ్య! మౌనీంద్ర! ఖా
దరుషా ఖాదరిబాబ! నీదగు పవిత్రంబైన మాహాత్మ్యముల్. 83

మ॥ నిరతంబున్నను నేలుచుందుమిక నా నేరంబులన్ బాపుచున్
దిరమౌ సౌఖ్యము నిచ్చుచున్ విమలమౌ దృష్టిన్ సదాగొల్తు నీ
వరపాదంబులు దప్ప నమ్మనిక రమ్యంబైన వేరెవ్వరిన్
కరముల్ మోడ్చుచు నీకె మ్రొక్కెదజుమా ఖాదర్షబాబా గురూ.

మ॥ భరియింపంగనులేను యీ యిహములో బ్రాపించు కష్టంబులన్
స్థిరతా యుండదు బుద్ధిశూన్యమగు బల్ చీకాకులా మెండు య
స్థిరమా సంపదలెల్లబోవు వెనుకన్ ఛీ ఛీ యిహంబొల్ల ఖా
దరుషా ఖాదిరిబాబ! నీ పదములన్ దర్శింతు నెల్లప్పుడున్ 85

మ॥ సరి నీకీభువి లేరటం చెరిగితిన్ సత్యంబుగా నమ్ముమా
మరి వే రెవ్వరి నమ్మజాలనుజుమా మర్మంబు లేకుండ నీ
వరపాదంబుల నమ్మియుంటినిక నీ స్వర్శించ నాశక్యమే
కరముల్ మోడ్చుచు మ్రొక్కు నన్నగనుమా ఖాదర్ష బాబా గురూ.

శా॥ ఏ ఏ జన్మైనను బొందనీక నను, నీ వెల్వేళ రక్షింపుమా
జే జే యంశభవా! ననున్ గరుణతో క్షేమంబుగా బ్రోవుమా
రోజున్ రోజును నిన్ను గొల్తునుజుమా, బ్రోవంగ నీ వేజుమా,
నా జేతున్ దగ మోడ్చి మ్రొక్కెద జుమా సన్నేలుమా! సద్గురూ.

శా॥ ఆరోగ్యంబును వృద్ధిజేయుడోకటిన్ నాపైని నెల్లప్పుడున్
మీరా మీరనకుండు నట్టి బ్రతుకున్ మీసేవపై బుద్ధియున్
శ్రీరాజిల్లెడు నీదు దర్శనము సుశ్రీపాద సత్సేవయున్
కారుణ్యంబున నిచ్చి బ్రోవుమెపుడున్ ఖాదర్షబాబా గురూ 44

శా॥ కుక్షిన్ సర్వప్రపంచము న్నెరుగుచున్. గూర్చుండియిచ్చోటనే
నక్షీణంబగు ప్రేమ భక్తతతులన్ నౌనట్లు నందందునన్
సాక్షాత్కారమునిచ్చి బ్రోతువుగదా స్వద్భక్తబృందంబులన్
నాక్షేమంబును జూడవేమి? తగునా? న్యాయంబె బాబా గురూ

మ॥ తమభక్తుల్ తమ ప్రేమనొంది నిజతత్వజ్ఞాన సంపూర్ణులై
విమలంబౌ మునిరాజులై, పుడమిలో విఖ్యాతులై యుండరే?
తమచే నిర్ణయమొందుతావులను ఖాదర్షామహాత్మా! యహా
తమరా ప్రేమను జూపరేమిటికో? యింతంగాని బాబా గురూ.

శా॥ ఒల్లన్ మేడలు మిద్దెలుం ధనము నేనొల్లన్ నిహంబెప్పుడున్
నొల్ల న్నీదగు సేవతప్ప నెవియున్ నొల్లన్ మహాసంపదల్
కల్లై శాశ్వతమింత లేని సుఖముల్ జ్ఞానంబె దైచేసి సం
పల్లాలిత్యముజూపి బ్రోవుమిక నో బాబా ననున్ బ్రోవుమా.91

శా॥ సత్యంబన్నది లేక గష్టయుతమౌ సంసారపు జైలులో
నిత్యంబున్ గల మోహశృంఖములచే నేజిక్కియున్నాడ నా
నిత్యాజ్ఞత్వపు నేర శిక్షకిటులన్ నేనోర్వలేకుంట, నే
నిత్యంబున్ దమ నామమే దలతు ముక్తింజూపు బాబా గురూ.

మ॥ వివిధంబౌ ఘన వేదశాస్త్రములలో విజ్ఞానమున్ సారమున్
స్వవివేకంబున స్వీకరించి, విమలజ్ఞానంపు సజ్యోతివై
భువి విజ్ఞానపు జీకటుల్ నుడుప నుద్యోగిం మునీంద్రుండవై
యువ శారంబును బాంసు యాశుడవు గావా! ఖాదిరీరత్నమా. 93

శా॥ ఏరా నీదయ నాదుపట్లనిడకన్ నిట్లు న్నుపేక్షింతువా?
పారావారమువంటి కష్టతతులన్ బ్రాల్మాలుటన్ జిక్కి కా
ర్జార న్నున్నిత్రి దిక్కు లేదు దరిజేర్పన్నీదు దివ్యంపు స
త్కారుణ్యంబను నావనిమ్ము త్వరగా ఖాదర్ష బాబా! గురూ! 94

శా॥ పాపంజెన్నడు బుద్ధిపూర్వకముగా బ్రాల్మాలి నే జేయ నే
పాపాత్ముల్ని జేరనే సతతమున్ బాబామహామంత్రమే
నాపాలం గల దైవమంచు స్మరియింపన్నేల రక్షింపవో
కోపంబన్నది నీకుగూడ గలదో గోప్యంబు వే జెప్పుమా 95

శా॥ నా తాపంబును దీర్చువార లెవరో నన్ని వుపేక్షించినన్
జూతామంచు పరీక్ష చేయుదువో; హా చోద్యంబులంజూడ, నీ
వే తప్ప న్నితరంబు లేదనుచు నీవే దైవమం చేను నీ
జేతం జిక్కితి బాబ! నన్మరువకన్ శీఘ్రంబ నబ్రోచుమా. 96

శా॥ కప్పన్ విప్ప, సమర్థతన్ గలిగి, మా కర్మంపు కారాకులన్
నిప్పంటించువిధాన నీమహిమనే నిర్మూలముం జేసి, మా
యప్పా? ఖాదరుబాబ? నాభయములన్ నన్నింటి వే దీర్పుమా
యెప్పట్లన్ గన నీవ దిక్కు మరి లే రెవ్వారు బాబా గురూ 97

శా॥ కల్యాణంబును నిచ్చి బ్రోచు ఘనులన్ జ్ఞానాత్మలౌ యోగులన్
దుల్యుం డెవ్వడు నీకు లేడనుచు నెందున్ ఢంక వాయించి, సా
కల్యంబౌనటు సాటిచెప్పెదను యో ఖాదర్షా! నా బుద్ధి చాం
చల్యంబన్నది బాపి. నీ పదనుతిన్ జక్కంగ జేకూర్పుమా

శా॥ వేదాంతాఢ్యులు, శాస్త్రవేత్తలు, మరిన్ విజ్ఞాన పారీణులు
న్నా దైవజ్ఞులు బద్ధనాధిపతులున్, యయ్యా? నినుం గాంచ నీ
పాదాబ్జంబుల మ్రొక్కి భక్తులగుటన్ బాబా? నినున్ బోల్చగా
వేదంబుల్సహితంబు జేతగన వే వేయేల బాబా గురూ! 99

శా॥ నిన్నున్నే గ్రహియించునంతవరకున్ నీప్రేమ సాయంబుచే
నిన్నున్ స్తోత్రముజేయ భక్తతతికిన్ నేర్పొందు వాక్యంబులన్
మిన్నంటంగల భక్తి వ్రాసితిని భూమిం దీని నెల్లప్పుడున్
జెన్నొందం, పరంబు నిమ్ము దయతో శ్రీఖాదరీరత్నమా. 100

మ॥ తలక్రిందన్ ధనముంచుకొంచు నహాహా దారిద్రమున్ బొందుచున్
బలు చీకాకులు బొందువానిగతి, నీప్రజ్ఞాప్రభావంబులన్
దెలియన్నేరక వారు వీరనుచు నే దీనత్వమున్ బొందితిన్
గలుషంబుల్ దెగటార్చి బ్రోవుమిక నో ఖాదర్షబాబాగురూ. 101

మ॥ పదియారావతారము లెత్తియున్ బ్రజల దా పాలించ లోటుంటచే
మదిలో యోచనజేసి చేసి తుదకున్ మా భర్త మమ్మెల్లరన్
నెదలో గన్గొని ప్రేమబ్రోవ ధరలో నిచ్చోట ఖాదర్ష నన్
పదకొండౌ యవతార మెత్తెవనుటల్ బాబా? నిజంబౌజువా? 102

మ॥ పరమాశ్చర్యము నొందజేయు దమదా ప్రజ్ఞానిమాహాత్మ్యమే
కరవాలంబుగ జేతబట్టి భువిలో గాంతాళి నా యోగలన్
వర నీశక్తిన్ గన సాముచేయుచును వహ్వారె ఖండించు, యో
పరమాత్మాంశభవుండ? ఖాదరుష బాబా నన్ను రక్షింపవా? 103

మ॥ పురిషడ్వర్గపు మూలమైన యహమన్ వ్యాఘ్రుంబుపై స్వారియై
స్థిరచిత్తంబను గొల్సుచే బిగిచి, శ్రీ బ్రహ్మతేజస్సు నా
కరవాలంబునుబట్టి, నీవుజన, దుష్కర్మంపు కెన్నోతులున్
మరుమాటాడక ప్రాణముల్ విడువవే! మాహాత్మ బాబాగురూ

శా॥ ప్రత్యక్షుంబగు దైవమీవ యనుచున్ భక్తాళి నెవ్వేళలన్
సత్యాసత్యవివేక జ్ఞానమిడుచున్ సన్మార్గులన్ జేయుచున్
అత్యౌదార్యపు బ్రహ్మమార్గరతుల ట్లాయ్యారె వే మార్చుచున్
నిత్యానందము నొందజేతువుగదా? నీభక్తు సన్నోవవా! 105

శా॥ కష్టంబుల్ గడతేర్చు దైవమని నే కాంక్షించి నిన్జేరితిన్
స్పష్టంబౌనటు జెప్పెదన్ వినుము నీ సద్దేవతాశక్తులన్
సృష్టిం వే ప్రతిసృష్టి జేతువహా, బల్ చిత్రంబు మాబోంట్లకున్
గష్టంబుల్ గడతేర్ప భారమగునా? ఖాదర్షబాబా గురూ. 106

శా॥ జాలంబింతయు జేయకయ్య సతమున్ సద్భక్తితో గొల్చెదన్
కాలంబింతయు వ్యర్థపుచ్చకయె నే ఖాదర్షబాబాగురున్
బోలంజాలెడివారు లేరనుచు ని భ్యాపించ దగన్ జాటెదన్
పాలించగను జాగుసేయకుము యో బాబా నమస్కారముల్

మంగళము

జనుల నెల్లర మంగళం బిడుచు నిష్టంబూని వార్వారి నె
మ్మనమునంగల వాంఛల న్నిడెదు సన్మౌనీంద్ర! మాహాత్మ! వే
డ్కను నీభక్తుడు భోగరాజ్యలజు వెంకట్రామయాఖ్యుండిదే
గొనుమా మంగళహారతిన్ దయను నీకుం భక్తిపూర్వంబుగాన్

శ్రీ శ్రీ శ్రీ

సమాప్తము.

తప్పొప్పుల పట్టిక

పు॥	పం॥	తప్పు	ఒప్పు	పు॥	పం॥	తప్పు	ఒప్పు
2	1	నిశ్చ్యుడన్	నిర్మ్యుడన్		3	బిల్లాచు	బిల్లాచు
	2	నాదను	నాడను	13	1	బాలదు	బాలిడు
	3	రచింపగ	గచింపంగ	14	3	నుగుపు	నుడుపు
	4	నీగుభకు	నాశ్రితుండ	16	4	శఖ్యమగునా	శక్యమగునా
3	3	యిడితో	యిడితిన్	17	4	నిమ్న గాంచ	నిమ్నంగాంచ
4	2	వెక్కింపకే	లెక్కింపకే			నోచనా	నోచినో
5	2	జుట్టదే	బుట్టదే	21	2	ఖాడిరీ	ఖాదిరీ
6	4	బెట్టైనవంగ	బుట్టైననంగ		4	వేరు లేరీ	లేరు వేర
7	1	విధిరత్నంబు	తిధిరత్నంబు	23	3	నొందకా	నొందకే
9	2	శక్యమురాని	శక్యముకాని		4	నెట్టితపంబు	ఘోరతపంబు
	4	ఖాదర్శా	ఖాదర్శ			సల్పితివాగా	సల్పితివిగా
10	3	దన	దవ	24	2	గూఢైక	గూఢైక
	3	స్వాముపై	స్వామిపై	25	3	గురునకు న్యాయాంబు	గురునకు న్యాయాంబు
11	4	వీతగుచే	వీవగుటచే		4	కతము	కతన
12	1	చేపలు	చేపలు				

ప॥	పా॥	తప్పు	ఒప్పు
26	4	కతము	కతన
27	3	ధ్యానము లే మైమరచుచున్	ధ్యానము లేక మైమరచుచున్
		జిజ్ఞాపూర్ణుండు	జిజ్ఞాసపూర్ణుండు
	4	కతమున్నిదగు	కతనన్నిదగు
30	1	భీతొందగాజేయు	భీతిప్రదంబైన
	3	పూజించు గైకేయు	గైకేయు
31	2	యౌదార్యహా	హాస్యంపుబల్క్
32	2	వొండలు	వొండులు
33	3	నిండా	నిండో
	3	నిముసంబు	నిమ్సంబు
	4	జెట్టుపయిన్	జెట్టుపయినిన్
35	1	మతంబు లెవియున్	మతంబులాది గొవియున్
	3	ప్రభేవంబు	ప్రభేవంపు
37	3	యత్యోన్నతిన్	యత్యున్నతిన్
39	3	పదంబొక్కటి	పదమునొక్కటి
41	2	నీకుయెడ	నీకు మెడ
	2	జక్కంబుట్టె	జక్కంజుట్టె
44	4	యీప్రభావంబులన్	ఈ నీ ప్రభావంబులన్
45	1	ఘూటే	ఘూటీ
46	1	దేవయాంశ	దేవతాంశ
	3	వేరేవేరని	తేరేతేరని
	4	గ్రహియించ వలెగా	గ్రహియించి మించవలెగా
	4	సర్వజ్ఞు	సర్వజ్ఞ
48	1	బాగున్ లేకను	జాగున్ లేకను
	2	గగోలు	గగ్గోలు

ప॥	ఘా॥	తప్పు	ఒప్పు
52	3	[illegible]ంతేనిన్ను	[illegible]ంతేనిన్నిను
54	3	స్మరిరియె	స్వరియె
55	1	ఖాతాఖాని	భాతాఖాని
	3	హేత్వంతో	హూ హేత్వంతో
57	1	నిత్యబును	నిత్యంబును
55	3	నైతికే	న్నైతిరే
56	1	జేసినాను	జేసినానొ
68	1	దేశాగమ	దేశాగత
69	3	యిటులన్మ్రారించు	యిటుల న్నూరించు
70	3	సిరిపోవు	సరిపోవు
71	3	యొతుడొ	యొతులొ
73	4	నాపైదాచియుంచ	నాపై జూపకదాచియుంచ
	4	జూపకగుమా	గుమా
74	2	మహాత్మ్య	మాహాత్మ్య
	3	బాబాగుమా	నక్షిచ్చుచున్
	4	భక్తునో	భక్తుడన్
75	3	నామముల్లు	నామముటు
78	3	దైవకక్తి	దైవశక్తి
80	3	నావ్యంబ	నవ్యంబె
87	1	ఏఏజబ్బైన	ఏజబ్బైన
		నీఅవ్వేళ	నీవవ్వేళ
	4	జేతున్	జేతుల్
88	1	డొకటిన్	టొకటిన్
90	2	రాజుకై	రాజువై
91	2	నీదిగు	నీదగు
	4	బ్రోవుమా	భక్తునిన్
93	3	నమ్యాభమిన్	నిభ్యాభమిన్
95	1	పాపంకెన్నడు	పాపంబెన్నడు

2

ప॥	ఫా॥	తప్పు	—	ఒప్పు
				. . . [illegible] విన్

4

ప॥	ఫా॥	తప్పు	ఒప్పు
96	4	నఱ్ఱో్రపుమా	రక్షించుమా
97	2	నీమహిమనే	నీమహిమచే
100	4	జైనొ్నందన్	జైనొ్నంద•X
		వరంబునిమ్ము	వరంబులిమ్ము
102	4	మెత్తైవనుటల్	మెత్తైవనుటల్
108	1	ప్రజ్ఞానీమహాత్య్మమే	ప్రజ్ఞానమాహాత్య్మమే
	3	శహ్వార	శహ్వార
104	1	పురిషడ్వర్గపు	అరిషడ్వర్గపు

శ్రీ బాబాఖాదర్షా శతకము

SL No 486

13447